బీటెక్‌కి సంబంధించి మొదటి ముఖ్య ఘట్టం సీటు సాధించుకోవడమైతే, మలిఘట్టం మూడు, నాలుగు సంవత్సరాల్లో ప్రాజెక్టులు చేయడం. రెండోది మంచి ఉద్యోగం సంపాదించుకోవడానికి చాలా అవసరం. చేసే ప్రాజెక్టు నాణ్యత ఉద్యోగస్థాయిని కూడా నిర్ణయిస్తుంది. తరగతిలో, ప్రయోగశాలల్లో, ఇంకా సెమిస్టర్ పరీక్షల్లో ప్రదర్శించే ప్రతిభ అంతా ఒక ఎత్తయితే ప్రాజెక్టు వర్క్ మరో ఎత్తవుతుంది. అందుకే ఒక బీటెక్ విద్యార్థి ప్రాజెక్టులు ఎన్ని చేయాలి? ఎప్పుడు చేయాలి? ఎందుకు చేయాలి? వాటి అవసరమేంటి? ఉపయోగమేమిటి? తదితర ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకుంటే మంచి ప్రాజెక్ట్‌కి మార్గం తేలిగ్గా వేసుకోవచ్చు.

ఇష్టాల ప్రకారమే ఇంజినీరింగ్ ప్రాజెక్ట్!

ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థి యూనివర్సిటీ నిబంధనలను అనుసరించి మూడో సంవత్సరం రెండో సెమిస్టర్‌లో మినీ ప్రాజెక్టు, నాలుగో సంవత్సరం రెండో సెమిస్టర్‌లో మేజర్ ప్రాజెక్టు అంటే కనీసం రెండు ప్రాజెక్టులు చేయాలి. వీటికి వరుసగా 50, 200 మార్కులు ఉంటాయి. అయితే మొదటి నుంచి ప్రతి సెమిస్టర్‌లో ఒక ప్రాజెక్టు చేయడం చాలా మంచిది. అలా వీలు కాకపోతే మూడు, నాలుగు సంవత్సరాల్లో సెమిస్టర్‌కి ఒకటి చొప్పున నాలుగు ప్రాజెక్టులు చేసినా ఉపయోగకరమే.

నేర్చుకున్నది చేసి చూపడమే

ఇంజినీరింగ్ విద్యార్థులు తరగతిలో నేర్చుకున్న, ప్రయోగశాల్లో అభ్యాసం చేసిన విషయాలను కలిపి సమగ్రంగా అర్థం చేసుకోవడం ప్రాజెక్టువర్క్‌ల వల్ల సాధ్యమవుతుంది. తాము నేర్చుకున్న అంశాల అనువర్తన పరిశ్రమల్లో ఏవిధంగా జరుగుతుందో తెలుస్తుంది. ఒక ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తిచేయాలంటే దానిపట్ల సరైన అవగాహన ఉండాలి. సాధారణంగా ప్రాజెక్ట్ అనగానే సరికొత్తగా ఉండాలనుకుంటారు. అలా నవ్యతతో కూడిన వాటిని చేయాలంటే ప్రాజెక్ట్ పర్వాన్ని ఒక క్రమంలో అనుసరించాలి.

ప్రాజెక్ట్‌ను ఎంచుకోవడంలో ముఖ్యమైన అంశాలు పరిధి, సమయం. వాటిని తెలుసుకోడానికి ఈ కింది మార్గదర్శకాలు అనుసరించాలి.

అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలు: ప్రాజెక్టు ఎంచుకోవడానికి ముందు మన బ్రాంచిలోని ఏ సబ్జెక్టులో మనకు ప్రత్యేక శ్రద్ధ ఉందో గ్రహించాలి. ఉదాహరణకు మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థి ఆటోమొబైల్‌లో ప్రాజెక్ట్ చేయాలనుకుంటే, ఆ రంగంలో కనీస పరిజ్ఞానం ఉండాలి. అప్పుడే ప్రాజెక్టు పట్ల స్పష్టత ఉంటుంది.

సంక్లిష్టం కానీయవద్దు: ప్రాజెక్ట్ లక్ష్యం పట్ల స్పష్టత ఉండాలి. ఒక్కోసారి ఈ క్రమంలో లక్ష్యం పట్ల సరైన అవగాహన లేక ప్రాజెక్ట్‌ను సంక్లిష్టం చేసుకునే అవకాశం ఉంది. అలా జరగకుండా జాగ్రత్త వహించాలి. తమకు వీలైన, ఒక మోస్తరు జటిలంగా ఉండే ప్రాజెక్ట్‌ను ఎంచుకోవాలి. సంబంధిత సమాచారాన్ని ముందే సేకరించుకోవాలి.

తక్కువ ఖర్చు: ప్రాజెక్ట్ చేయాలంటే కొన్ని పరికరాలు, వనరులు కావాలి. వాటికి సంబంధించిన ఖర్చు గురించి ముందే అంచనా వేసుకోవాలి. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం చేకూర్చే ప్రాజెక్ట్‌లను ఎంచుకోవాలి.

నీలమేఘశ్యామ్ దేశాయ్
ACE ఇంజినీరింగ్ కళాశాల

కాలపరిమితి: మూడో సంవత్సరంలో చేసే మినీ ప్రాజెక్ట్ కాల వ్యవధి దాదాపు మూడు వారాలు. నాలుగో సంవత్సరంలో చేసే మేజర్ ప్రాజెక్టుకు మూడు నెలల కాలపరిమితి ఉంటుంది. ఎక్కువ కాలం పట్టే ప్రాజెక్ట్‌లు ఎంచుకోకూడదు.

టూల్స్ అందుబాటు: ప్రాజెక్ట్‌కి అవసరమైన టూల్స్ అందుబాటులో ఉన్నాయో లేదో చూసుకోవాలి. ఉదాహరణకు సిమ్యులేషన్ ద్వారా ఒక ప్రాజెక్టు చేయాలనుకుంటే దానికి సంబంధించిన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లు ఉన్నాయో లేదో నిర్ధారణ చేసుకోవాలి.

విభిన్న బ్రాంచిలకు వివిధ డొమెయిన్‌లు

ప్రతి ఇంజినీరింగ్ బ్రాంచిలోనూ కొన్ని ముఖ్యమైన ఉప శాఖలు ఉంటాయి. ఏదైనా ఒక ఉప విభాగంలో ప్రాజెక్ట్ చేయవచ్చు. ఇష్టమైన డొమెయిన్‌లో ప్రాజెక్టు చేస్తే అన్ని విధాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

అభ్యర్థుల అవగాహన కోసం ఇంజినీరింగ్‌లో మూల శాఖలైన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ బ్రాంచిలకు సంబంధించిన ముఖ్యమైన డొమెయిన్‌లను ఈ కింద పరిశీలించవచ్చు.

సివిల్ ఇంజినీరింగ్: ◆ సర్వేయింగ్ వంటి క్షేత్రస్థాయి ప్రాజెక్టులు ◆ కాంక్రీట్ టెక్నాలజీ ◆ డిజైన్ ◆ స్టాడ్‌ప్రో సాఫ్ట్‌వేర్ వినియోగం ◆ రవాణా ◆ ఆర్‌సీసీ డిజైన్ ◆ స్టీల్ డిజైనింగ్ ◆ ప్రిస్ట్రెస్డ్ కాంక్రీట్ స్ట్రక్చర్ డిజైన్ ◆ స్టాడ్/ప్రో ఈ-టాబ్ ఆధారిత ప్రాజెక్ట్ ◆ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీరింగ్ ◆ కన్‌స్ట్రక్షన్, ఎస్టిమేషన్ ◆ జియోటెక్నికల్ ఇంజినీరింగ్ ◆ వాటర్ రిసోర్సెస్.

ఈఈఈ/ఈసీఈ/ఈఐఈ: ఈ మూడు బ్రాంచిల వారికి కామన్‌గా ఉండే కొన్ని ప్రాజెక్టులు- ▮ ఎంబెడెడ్ సిస్టమ్స్ ▮ వీఎల్ఎస్ఐ ▮ సిమ్యులేషన్ ప్రాజెక్ట్ (లాబ్ వ్యూ, మాట్‌లాబ్) ▮ రియల్‌టైమ్ డీఎస్‌పీ ▮ రోబోటిక్స్ ▮ ఇన్‌స్ట్రుమెంటేషన్ ▮ వర్చువల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ▮ పీఎల్‌సీ - స్కాడా ▮ ఆండ్రాయ్డ్ ▮ అర్డుయినో

ఎలక్ట్రికల్: ✦ పవర్ జనరేషన్, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ ✦ ఏసీ, డీసీ డ్రైవ్స్ ✦ టెలిమెట్రీ ✦ అన్‌ఇంటరప్టెడ్ పవర్ సప్లై ✦ ఇన్‌వర్టర్స్ ✦ ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి, సరఫరా ✦ లాస్‌లెస్ పవర్ ట్రాన్స్‌మిషన్ ✦ పీసీబీ, పవర్ ప్యానెల్స్ నిర్మాణ, నిర్వహణలు ✦ పవర్ ఎలక్ట్రానిక్స్

ఈసీఈ/ఈఐఈ: ◗ వీధి దీపాల స్వయం నిర్వహణ ◗ రేడియో ఫ్రీక్వెన్సీ ఆధారిత పాస్ పోర్టులు ◗ బయోమెట్రిక్ ప్రాజెక్ట్ ◗ టచ్ స్క్రీన్ నిర్వహణ, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ◗ ఆర్ఎఫ్ఐడీ కమ్యూనికేషన్ డివైజెస్ ◗ డేటా కలెక్షన్ అండ్ ప్రాసెసింగ్ ప్రమ్ శాటిలైట్స్ ◗ మొబైల్ ఫోన్ ఆధారిత టెలిమెట్రీ ◗ డిజిటల్ కంట్రోల్ సిస్టమ్స్ ◗ థైరిస్టర్ కంట్రోల్ సిస్టమ్స్ ◗ మైక్రో కంట్రోలర్ సిస్టమ్స్

మెకానికల్ ఇంజినీరింగ్: ✦ ఆటోమొబైల్స్ ✦ మాన్యుఫాక్చరింగ్ ✦ రోబోటిక్స్ ✦ కాడ్/కామ్ ✦ అగ్రికల్చర్ ✦ థర్మల్ ప్రాజెక్ట్ ✦ సీఎన్‌సీ మెషిన్స్ ✦ ఆటోమేషన్ ✦ మెకాట్రానిక్స్ ✦ కాంపోజిట్స్ ✦ మిసైల్ టెక్నాలజీ ✦ డ్రోన్స్ ✦ పౌడర్ మెటలర్జీ ✦ ల్యూబ్రికేషన్ ✦ పైప్‌లైన్ డిజైన్

కంప్యూటర్ సైన్స్: ◆ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ◆ క్లౌడ్ కంప్యూటింగ్ ◆ డేటా సెక్యూరిటీ ◆ డేటా మైనింగ్ ◆ డేటాబేస్ సెక్యూరిటీ ◆ డిస్ట్రిబ్యూటెడ్ నెట్‌వర్కింగ్ ◆ గ్రిడ్ కంప్యూటింగ్ ◆ ఇమేజ్ ప్రాసెసింగ్ ◆ ఇన్‌ఫర్మేషన్ సెక్యూరిటీ ◆ ఇంట్రూజన్ డిటెక్షన్ సిస్టమ్స్ ◆ నాలెడ్జ్ అండ్ డేటా ఇంజినీరింగ్ ◆ మొబైల్ కంప్యూటింగ్ ◆ నెట్‌వర్క్ సెక్యూరిటీ ◆ కంప్యూటర్ నెట్‌వర్క్◆ న్యూరల్ నెట్‌వర్క్ ◆ వర్చువల్ రియాలిటీ ◆ పెర్ఫార్మెన్స్ ట్యూనింగ్ ◆ రియల్ టైమ్ సర్వేయలెన్స్ సెక్యూరిటీ సిస్టమ్స్ ◆ సిగ్నల్ ప్రాసెసింగ్ ◆ డిజిటల్ ఫోరెన్సిక్స్ ◆ వెబ్ సెక్యూరిటీ ◆ వెబ్ మైనింగ్ ◆ వైర్‌లెస్ సెన్సర్ నెట్‌వర్క్ ◆ టెక్స్ట్‌మైనింగ్

ప్రాజెక్టుల సంక్షిప్త సమాచారం, టైటిల్స్ ఇతర వివరాలు అందించే కొన్ని వెబ్‌సైట్ల కోసం **www.eenadupratibha.net** చూడవచ్చు.

ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్

ఐఓటీ - ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ ప్రస్తుతం చాలా ముఖ్యమైన డొమెయిన్. ఏ బ్రాంచ్ వారైనా తమ ప్రాజెక్ట్‌ను నెట్‌వర్క్ వాతావరణంలో ఇంటర్‌నెట్ ఆధారంగా వివిధ టెక్నాలజీల, సేవల అభివృద్ధి, నిర్వహణ ఈ డొమెయిన్ ప్రత్యేకతలు. హెల్త్‌కేర్, పారిశ్రామిక, రవాణా, సమాచార, భద్రత, వినోదం మొదలైన రంగాల్లో దీని వినియోగం ఎక్కువ. పరిశ్రమల్లోని కొన్ని ప్రత్యేకమైన పనులను ఐఓటీ ద్వారా చేయిస్తున్నారు. ప్రాజెక్ట్ ఎంపికలో ఈ అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు.

ప్రాజెక్టు అబ్‌స్ట్రాక్ట్

ముగ్గురితో టీమ్: ప్రాజెక్ట్ టీమ్‌లో ముగ్గురు మించకుండా చూసుకోవాలి. ఇద్దరు లేదా ముగ్గురు ఉంటే సమంగా బాధ్యతలను పంచుకొని ప్రాజెక్ట్ పూర్తిచేయడం సులువవుతుంది. ఒక్కరే చేయాలనుకోవద్దు. ఇతరులతో కలిసి చేయడం మంచిది. మనతోపాటు ఆలోచించగలిగి, బాధ్యతలను పంచుకునే వారినే సభ్యులుగా ఎంచుకోవాలి.

అబ్‌స్ట్రాక్ట్: తాము చేయబోయే ప్రాజెక్ట్ వివరాలను క్లుప్తంగా టీమ్ సిద్ధం చేసుకోవాలి. ఇదే సారాంశం లేదా అబ్‌స్ట్రాక్ట్. ఇందులో సమస్య నిర్వచనం, ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ, పరిధి, పరిమితులు, అవసరాలు, ఉపయోగాలు, అవసరమైన టూల్స్, బృంద సభ్యుల వ్యక్తిగత బాధ్యతలు, గాంట్ చార్ట్ తదితర రూపాల్లో ప్రాజెక్ట్ ప్రణాళికలు ఉంటాయి. వాటిని కాలేజీ ప్రాజెక్ట్ కమిటీకి తమ గైడ్ ద్వారా సమర్పించాలి.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

ఎన్‌డీఏ & ఎన్ఏ ఎగ్జామ్-2018

ఖాళీల వివరాలు: ✦ నేషనల్ డిఫెన్స్ అకాడమీ: 360 ✦ నావల్ అకాడమీ: 55 **మొత్తం ఖాళీలు:** 415

అర్హతలు: ఎన్‌డీఏకు పన్నెండో తరగతి, ఎన్ఏకైతే ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులతో పన్నెండో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. **వయసు:** అభ్యర్థులు 02.07.1999 నుంచి 01.07.2002 మధ్య జన్మించి ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ, పర్సనాలిటీ తదితర టెస్టుల ఆధారంగా **దరఖాస్తు:** ఆన్‌లైన్ **చివరి తేదీ:** 05.02.2018 **పరీక్ష తేదీ:** 22.04.2018

వెబ్‌సైట్: www.upsc.gov.in

ఎస్‌బీఐ - స్పెషలిస్ట్ ఆఫీసర్స్

పోస్టుల సంఖ్య: 121
1) **మేనేజర్:** 76
2) **చీఫ్ మేనేజర్:** 45
అర్హత: సీఏ/ ఎంబీఏ/ పీజీడీఎం/ ఐసీడబ్ల్యూఏ/ ఏసీఎస్/ బీఈ/బీటెక్‌తో ఎంబీఏ/ పీజీడీఎం/ పీజీడీబీఏ ఉండాలి. **అనుభవం:** మేనేజర్ - 5 సంవత్సరాలు, చీఫ్ మేనేజర్ - 8 సంవత్సరాలు. **దరఖాస్తు:** ఆన్‌లైన్. **ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా. **దరఖాస్తు ఫీజు:** రూ.600. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.100. **చివరి తేదీ:** 04.02.2018. **దరఖాస్తు ప్రింట్ తీసుకోవడానికి చివరితేదీ:** 19.02.2018.

వెబ్‌సైట్: https://www.sbi.co.in/careers

సెంట్రల్ పవర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్

ఖాళీల సంఖ్య: 18

పోస్టులు: ఇంజినీరింగ్ ఆఫీసర్-09, ఇంజినీరింగ్ అసిస్టెంట్-02, టెక్నీషియన్-02, అసిస్టెంట్-03, అసిస్టెంట్ లైబ్రేరియన్-02.

అర్హత: బీఈ/బీటెక్, డిప్లొమా (సివిల్), ఐటీఐ, డిగ్రీ (కామర్స్/ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్/ బిజినెస్ మేనేజ్‌మెంట్), డిగ్రీ/డిప్లొమా (లైబ్రరీ సైన్స్)/ బీఎల్ఐఎస్సీ.

దరఖాస్తు: ఆన్‌లైన్. **చివరితేదీ:** 29.01.2018.

వెబ్‌సైట్: www.cpri.in/careers.html

వాక్‌ఇన్

సీల్ అథారిటీ ఆఫ్ ఇండియా

ఖాళీల సంఖ్య: 09.
1) సీనియర్ రిజిస్ట్రార్
అర్హత: ఎంబీబీఎస్‌తోపాటు మూడేళ్ల పీజీ డిగ్రీ ఉండాలి.
2) రిజిస్ట్రార్
అర్హత: ఎంబీబీఎస్‌తోపాటు రెండేళ్ల డిప్లొమా ఉండాలి.
3) రెసిడెంట్ హౌస్ ఆఫీసర్
అర్హత: ఎంబీబీఎస్‌తోపాటు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
వాక్‌ఇన్ తేది: 29.01.2018.
వెబ్‌సైట్: https://www.sailcareers.com/

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.

ఒక ప్రిపరేషన్.. రెండు పరీక్షలు!

సాధారణ డిగ్రీతో 950 ఆఫీసర్ ఉద్యోగాలకు పోటీపడే మంచి అవకాశం వచ్చింది. ఒక ప్రిపరేషన్ పట్టుదలతో చేస్తే రెండు బ్యాంకులు నిర్వహించే ఉద్యోగ పరీక్షలకు హాజరు కావచ్చు. కొత్త సంవత్సరంలో ఆఫీసర్ ఉద్యోగంలో చేరిపోవచ్చు.



ఎస్‌బీఐ, ఐబీపీఎస్‌లు నిర్వహించే ఉమ్మడి రాత పరీక్షల ద్వారానే కాకుండా కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు పీజీడీబీఎఫ్ (పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్) కోర్సు ద్వారా కూడా ప్రొబెషనరీ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా సిండికేట్ బ్యాంకు 500 పోస్టులు, కెనరా బ్యాంక్ 450 పోస్టులకు నోటిఫికేషన్లను విడుదల చేశాయి. రెండింటికీ దాదాపు ఒకే పరీక్ష విధానం ఉండటం వల్ల ఒకే ప్రిపరేషన్ ద్వారా ఈ పరీక్షలకు సన్నద్ధమయ్యే అవకాశం అభ్యర్థులకు కలిగింది.

కెనరా బ్యాంక్, సిండికేట్ బ్యాంక్‌ల రాతపరీక్షా విధానం ఒకే విధంగా ఉంది. నాలుగు సబ్జెక్టులతో ఆబ్జెక్టివ్ తరహాలో ఒకే విధమైన ప్రశ్నల సంఖ్యతో ఉన్నాయి. అయితే సిండికేట్ బ్యాంక్‌కి మాత్రం అదనంగా ఇంగ్లిష్ భాషపై డిస్క్రిప్టివ్ టెస్ట్ ఉంటుంది. ఈ నాలుగు సబ్జెక్టుల్లో ఏయే అధ్యాయాల నుంచి ఎలాంటి ప్రశ్నలు వచ్చే అవకాశం ఉందో చూద్దాం.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్

ఈ విభాగంలో సింప్లిఫికేషన్స్, నంబర్ సిరీస్, డేటా సఫిషియన్సీ, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, అరిథ్‌మెటిక్, డేటా ఇంటర్‌ప్రిటేషన్ మొదలైన వాటి నుంచి ప్రశ్నలు ఉంటాయి. అరిథ్‌మెటిక్‌లో నిష్పత్తులు (రేషియో), శాతాలు (పర్సంటేజి), లాభ - నష్టాలు (ప్రాఫిట్ - లాస్), బారువడ్డీ - చక్రవడ్డీ (సింపుల్ - కాంపౌండ్ ఇంటరెస్ట్), కాలం - పని (టైమ్ - వర్క్), కాలం - దూరం (టైమ్ - డిస్టెన్స్), ట్రెయిన్స్, బోట్స్, మెన్సురేషన్, ప్రస్తారాలు - సంయోగాలు (పర్ముటేషన్స్ - కాంబినేషన్స్), సంభావ్యత (ప్రాబబిలిటీ) మొదలైన వాటి నుంచి కనీసం ఒక ప్రశ్న వచ్చే అవకాశం ఉంది. డేటా ఇంటర్‌ప్రిటేషన్ నుంచి 20 - 25 ప్రశ్నలు ఉంటాయి. వాటిని బాగా సాధన చేయాల్సి ఉంటుంది. అదే విధంగా కాలిక్యులేషన్స్ వేగంగా చేయగలిగేలా సాధన చేయాలి.

డా. జి.ఎస్. గిరిధర్
డైరెక్టర్, RACE

రీజనింగ్

ఆసక్తిని కలిగించే సబ్జెక్టు ఇది. నాన్ - మేథ్స్ అభ్యర్థులు కూడా తేలికగా చేయగలిగే అవకాశం ఉంది. కోడింగ్ - డీకోడింగ్, బ్లడ్ రిలేషన్స్, డైరెక్షన్స్, సీటింగ్ అరేంజ్‌మెంట్, సిలాజిజమ్, పజిల్‌టెస్ట్, ఇన్‌పుట్ - అవుట్‌పుట్, ఎలిజిబిలిటీ టెస్ట్, డేటాసఫిషియన్సీ, స్టేట్‌మెంట్ - అజమ్షన్స్/ఆర్గ్యుమెంట్స్/కోర్సెస్ ఆఫ్ యాక్షన్/ఇన్‌ఫరెన్స్ మొదలైన వాటి నుంచి తప్పనిసరిగా ప్రశ్నలుంటాయి.

ఇంగ్లిష్ లాంగ్వేజ్

ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ టెస్ట్‌లు రెండింటిలోనూ ఈ విభాగం ఉంది. రీడింగ్ కాంప్రహెన్షన్, ఫైండింగ్ ఎర్రర్స్, ఫిల్ ఇన్ ద బ్లాంక్స్, సెంటెన్స్ కంప్లిషన్స్, రీ అరేంజ్‌మెంట్ ఆఫ్ సెంటెన్సెస్, క్లోజ్ టెస్ట్, సినానిమ్స్, యాంటనిమ్స్ మొదలైన వాటి నుంచి ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలు ఉంటాయి. ఎస్సే రైటింగ్, లెటర్ రైటింగ్, ప్రెసిస్ రైటింగ్ మొదలైన వాటిపై డిస్క్రిప్టివ్ టెస్ట్ ఉంటుంది. డిస్క్రిప్టివ్ టెస్ట్ గట్టెక్కాలంటే రైటింగ్ స్కిల్స్‌పై పట్టు పెంచుకోవాలి.

జనరల్ అవేర్‌నెస్

వర్తమానాంశాలకు సంబంధించిన ప్రశ్నలు ఎక్కువ సంఖ్యలో ఉంటాయి. బ్యాంకింగ్, ఆర్థిక సంబంధ విషయాలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. భారత దేశ బ్యాంకింగ్ వ్యవస్థ, ఆర్థిక సంస్థలు, ఆర్‌బీఐ, కేంద్ర ప్రభుత్వ పథకాలు, స్టాక్‌మార్కెట్ మొదలైన వాటితోపాటు వర్తమానాంశాలపై తప్పనిసరి ప్రశ్నలు ఉంటాయి. వీటితోపాటు ముఖ్యమైన వ్యక్తులు, పుస్తకాలు - రచయితలు, ముఖ్యమైన రోజులు, అవార్డులు, క్రీడలు, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి.

	సిండికేట్ బ్యాంక్ పీవో	కెనరా బ్యాంక్ పీవో
పోస్టుల సంఖ్య	500	450
దరఖాస్తుకు చివరితేదీ	17-01-2018	31-01-2018
పరీక్ష తేదీ	18-02-2018	04-03-2018

పరీక్ష విధానం

రెండు బ్యాంకులకు ఆబ్జెక్టివ్ తరహా ఆన్‌లైన్ పరీక్ష ఒకే రకంగా ఉంది. సమయం రెండు గంటలు. సిండికేట్ బ్యాంక్‌కి మాత్రం అరగంట కాలానికి ఇంగ్లిష్ భాషలో డిస్క్రిప్టివ్ పరీక్ష (50 మార్కులకు రెండు ప్రశ్నలు) అదనంగా ఉంది.

సబ్జెక్టు	ప్రశ్నల సంఖ్య	మార్కులు
రీజనింగ్	50	50
క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్	50	50
ఇంగ్లిష్ లాంగ్వేజ్	50	50
జనరల్ అవేర్‌నెస్	50	50
మొత్తం	200	200

ఎలా సిద్ధమవ్వాలి?

సిండికేట్ బ్యాంక్ పరీక్ష ఫిబ్రవరి 18న, కెనరా బ్యాంక్ పరీక్ష మార్చి 4న జరగనున్నాయి. అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని పరీక్షలోని నాలుగు విభాగాలపై అవగాహన పెంచుకోవాలి. నిర్దిష్ట సమయంలో వీలైనన్ని ప్రశ్నలకు జవాబులు గుర్తించాలి. రోజూ ఒక పూర్తిస్థాయి మోడల్ పేపర్‌ను ప్రాక్టీస్ చేయాలి. అరిథ్‌మెటిక్ అండ్ రీజనింగ్‌లలో ఎక్కువ సంఖ్యలో ప్రశ్నలు వచ్చే టాపిక్స్ ప్రిపరేషన్ ముందుగా పూర్తిచేయాలి. పరీక్షలకున్న ఈ 30 - 40 రోజుల సమయాన్ని ప్రణాళిక ప్రకారం సరిగా ఉపయోగించుకుని ప్రిపేరైతే బ్యాంకు ఉద్యోగం సాధించుకోవచ్చు.

చైర్మన్ పోస్టు వరకు చేరుకోవచ్చు!

ఒక సంవత్సరం పీజీడీబీఎఫ్ కోర్సు పూర్తయ్యాక అభ్యర్థులు ప్రొబెషనరీ ఆఫీసర్లుగా నియమితులవుతారు. రెండు సంవత్సరాల ప్రొబెషనరీ కాలం పూర్తయ్యాక అభ్యర్థులు అసిస్టెంట్ మేనేజర్‌లుగా స్కేల్-1 కేటగిరీలో నియమితులవుతారు.

ఇప్పుడు ప్రభుత్వరంగ బ్యాంకులన్నీ ఫాస్ట్ ట్రాక్ ప్రమోషన్ పద్ధతులను అనుసరిస్తూ అంతర్గతంగా రాతపరీక్ష, ఇంటర్వ్యూలను నిర్వహించడం ద్వారా పదోన్నతులను కలుగజేస్తున్నాయి. అసిస్టెంట్ మేనేజర్‌లుగా స్కేల్- 1 కేటగిరీలో నియమితులైన అభ్యర్థులు తర్వాత పదోన్నతుల ద్వారా డిప్యూటీ మేనేజర్ (స్కేల్- 2), మేనేజర్ (స్కేల్ - 3), చీఫ్ మేనేజర్ (స్కేల్ -4), అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (స్కేల్ - 5), డిప్యూటీ జనరల్ మేనేజర్ (స్కేల్ -6), జనరల్ మేనేజర్ (స్కేల్ -7), చీఫ్ జనరల్ మేనేజర్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ స్థాయి వరకు వెళ్లే అవకాశం ఉంది.

ప్రస్తుతం వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల ఛైర్మన్‌లు చాలా వరకు ప్రొబెషనరీ ఆఫీసర్లుగా తమ కెరియర్ మొదలుపెట్టినవారే. అందువల్ల డిగ్రీ పూర్తయిన వెంటనే చిన్నవయసులోనే పీవో ఉద్యోగం సాధిస్తే బ్యాంకులో అత్యున్నత స్థానం చేరుకునే అవకాశం ఉంటుంది.

మార్కెట్ రిసెర్చ్‌లో..

వెబ్ డెవలప్‌మెంట్
సంస్థ: Cassius Technologies
ప్రదేశం: హైదరాబాద్, బెంగళూరు
తాజా ఇంటర్న్‌షిప్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
లింకు: internshala.com/i/8303
గడువు: జనవరి 24, 2018 **అర్హులు:** ఎంఎస్ ఆఫీస్ నైపుణ్యాలు ఉన్నవారు.

గ్రాఫిక్ డిజైన్
సంస్థ: WhiteCoats
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.7000-రూ.12,000
లింకు: internshala.com/i/8304
గడువు: జనవరి 25, 2018
అర్హులు: అడోబ్ ఫొటోషాప్, అడోబ్ ఇలస్ట్రేటర్ నైపుణ్యాలు ఉన్నవారు.

మార్కెట్ రిసెర్చ్
సంస్థ: LADDER INDIA
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.6000-రూ.8000
లింకు: internshala.com/i/8308
గడువు: జనవరి 22, 2018
అర్హులు: సంబంధిత నైపుణ్యాలున్న విద్యార్థులూ, ఇటీవలి గ్రాడ్యుయేట్లూ.

మరిన్ని ఇంటర్న్‌షిప్‌లకు www.eenadupratibha.net చూడవచ్చు.